**Series ΣHEFG**

**Set-4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **50**

रोल नं.
Roll No. [ ][ ][ ][ ][ ][ ][ ][ ]

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : **3** గంటలు* *మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours* *Maximum Marks : **80***

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **14** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

*

### General instructions :

*(i)* *Question paper is divided into 4 parts.*

*(ii)* *It has total 14 questions.*

*(iii)* *Part A : 7 questions no. 1 to 7.*

*(iv)* *Part B : 4 questions no. 8 to 11.*

*(v)* *Part C : 1 question no. 12.*

*(vi)* *Part D : 2 questions no. 13 and 14.*

*Attempt questions as per specific instructions.*

*Write question no. in answer book before attempting it.*

## భాగం ఎ (PART A)

**1.** ఈ కింది గద్యాన్ని చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×1=5*

ఈ ధూళికట్ట బౌద్ధస్థూపం హీనయానానికి చెందింది. విగ్రహారాధన ఇక్కడ వుండదు. ఇది ఆరు మీటర్ల ఎత్తున వుంది. చుట్టూ 3 నుండి 5 మీటర్ల ఎత్తుగల మట్టి ప్రాకారం వుంది. అమరావతి ధాన్యకటకం లాగా దీన్ని ధూళికట్టకము (మట్టిస్థూపం) అయి, కాలక్రమేనా ధూళికట్టగా మారే అవకాశం రావచ్చని చరిత్రకారుడు డా. జైశెట్టి రమణయ్య తాను రాసిన పుస్తకంలో అభిప్రాయ పడ్డారు. క్రీ.పూ. 3వ శతాబ్దిలో మెగస్తనీస్ పేర్కొన్న 30 బలిష్టమైన ఆంధ్ర దుర్గాలలో ఇది ఒకటిగా వుండవచ్చునని చరిత్రకారులు భావిస్తున్నారు. జిల్లాలోని కోటిలింగాల, ధూళికట్ట కోటలు ఈ జాబితాలోకి రావచ్చునని భావిస్తున్నారు. ధూళికట్ట సమీపంలోనే పెద్దబొంకూర్ అనే శాతవాహనుల కాలంనాటి పురావస్తు స్థావరం వుంది. ధూళికట్ట పట్టణ దుర్గంకాగా, పెద్దబొంకూర్ గ్రామీణ సంస్కృతికి అద్దం పడుతుందని

చరిత్రకారులు విశ్లేషిస్తున్నారు. ధూళికట్ట వడుకాపూర్‌లు కలిసి వుండడంతో శాతవాహనుల కాలంనాటి రాజభవనాల అవశేషాలు వడుకాపూర్ పొలాలలో కనబడుతున్నాయి. పెద్దబొంకూర్ చారిత్రక ప్రదేశం యాభై ఎకరాలలో విస్తరించి వుంది. ఈ స్థలం పురావస్తుశాఖ వారి ఆధీనంలో వుంది. ఇక్కడ 1978 లో తవ్వకాలు జరుగగా శాతవాహనుల కాలంనాటి గ్రామీణ నాగరికత, ఇండ్లు, బావులు, తొట్లు వంటి ఇటుక కట్టడాలు బయడపడ్డాయి. పాశిగాం, కోటిలింగాల, మిర్జంపేట, ధూళికట్ట, పెద్దబొంకూర్‌లు శాతవాహనుల కాలపునాటి కోటలుగా గుర్తించారు. ఈ స్థావరాలలో పురావస్తుశాఖ వారి తవ్వకాలు జరిగి, ఎన్నెన్నో విషయాలు బయటకు వచ్చాయి. ధూళికట్ట, వడుకాపూర్ గ్రామాల్లో శాతవాహనుల రాజుల నాటి మట్టికోటలు నేటికినీ దర్శనమిస్తున్నాయి.

**ప్రశ్నలు :**

(i) హీనయానంలో ఏమి ఉండదు ?

(a) విగ్రహారాధన (b) దేవుడు

(c) మట్టికోటలు (d) స్థూపాలు

(ii) తవ్వకాలలో ఏమి బయటపడ్డాయి ?

(a) గ్రంథాలు (b) చెరువులు

(c) విగ్రహాలు (d) ఇండ్లు

(iii) బౌద్ధస్థూపం ఎత్తు ఎంత ?

(a) మూడు మీటర్లు (b) ఆరు మీటర్లు

(c) ఎనిమిది మీటర్లు (d) అయిదు మీటర్లు

(iv) పెద్ద బొంకూర్ విస్తీర్ణం ఎంత ?

(a) 50 ఎకరాలు (b) 40 ఎకరాలు

(c) 30 ఎకరాలు (d) 20 ఎకరాలు

(v) ధూళికట్ట బలిష్టమైన దుర్గమని ఎవరు చెప్పారు ?

(a) ధూళికట్ట ప్రజలు (b) జైశెట్టి రమణయ్య

(c) మెగస్తనీసు (d) శాతవాహనులు

**2.** ఈ కింది గద్యాన్ని చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×1=5*

రాష్ట్రకూటులకు సమాకాలీనులై, మిత్రులై, సామంతులైన వేములవాడ చాళుక్యులు తెలుగునాటను పాలించిన వివిధ రాజ వంశాలలో ముఖ్యులు. సపాదలక్ష ప్రాంతాలైన నిజామాబాద్ జిల్లా బోధన్ తర్వాత కరీంనగర్ జిల్లా వేములవాడను రాజధానిగా చేసుకొని పరిపాలించారు. వీరి తర్వాత కళ్యాణి చాళుక్యులు పరిపాలించారు. ఆ తదుపరి కాకతీయులు ఓరుగల్లు కేంద్రంగా ఏలారు. సపాదలక్షలో ఇందులో అస్మక, సబ్బినాడులు అంతర్భాగాలు, వేములవాడ చాళుక్యుల వంశానికి చెందిన రాజులు వేములవాడను రాజధానిగా చేసుకొని సుమారు రెండు వందల సంవత్సరాలపాటు పరిపాలించారు. శాతవాహనుల తర్వాత వీరే సుదీర్ఘంగా పరిపాలించారని చెప్పవచ్చును. క్రీ.శ. 750 నుండి క్రీ.శ. 973 వరకు సుమారు 223 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా పరిపాలించారు. కరీంనగర్ జిల్లా చరిత్ర అనెడి గ్రంథంలో డా. జైశెట్టి రమణయ్య పేర్కొన్నట్లుగా, ఈ రాజులు జైన, శైవ మతాలను సమాదరించి అనేక దేవాలయాలు, జినాలయాలను నిర్మించారు. వీరు జైన తీర్థంకరులను శైవాచార్యులను పోషించారు. వేములవాడ, శనిగరం, నగునూరు, రేపాక, కోరుట్ల, గంగాధర సమీపాన గల బొమ్మలగుట్ట మున్నగు చోట్ల జైన బసదులు, జినాలయాల ఏర్పాటుకు ఎంతగానో సహకరించారు.

**ప్రశ్నలు :**

(i) ఎవరి తరువాత వేములవాడ చాళుక్యులు ఎక్కువ కాలం పరిపాలించారు ?

(a) శాతవాహనులు (b) రాష్ట్రకూటులు

(c) కళ్యాణి చాళుక్యులు (d) కాకతీయులు

(ii) కాకతీయుల కేంద్రం ఏది ?

(a) వేములవాడ (b) కరీంనగర్

(c) బోధన్ (d) ఓరుగల్లు

(iii) కరీంనగర్ జిల్లా చరిత్ర అనే గ్రంథాన్ని రాసిందెవరు ?

(a) సి. నారాయణ రెడ్డి (b) జైశెట్టి రమణయ్య

(c) జైనులు (d) చాళుక్యులు

(iv) వేములవాడ చాళుక్యులు ఎన్ని సంవత్సరాలు పరిపాలించారు ?

(a) 100 సం. పైగా (b) 200 సం. పైగా

(c) 300 సం. పైగా (d) 500 సం. పైగా

(v) వీరు పోషించిన మతం ఏది ?

(a) వైష్ణవ (b) బౌద్ధ

(c) జైన (d) సిక్కు

**3.** ఈ కింది వాటిలో ఏవైనా ఎనిమిదింటికి సరైన జవాబులు గుర్తించండి : *8×1=8*

(i) 'ఇందాక నీదు పలుకుల' – ఇది ఏ పద్యపాదం ?

(a) తేటగీతి (b) ద్విపద

(c) కంద (d) ఆటవెలది

(ii) మత్తేభానికి యతి స్థానం ఎన్నవ అక్షరం ?

(a) 11 (b) 12

(c) 13 (d) 14

(iii) కిందివాటిలో కందపద్య లక్షణం ఏది ?

(a) ప్రాసనియమం ఉంది (b) ప్రాసనియమం లేదు

(c) ఏ గణాలైనా ఉండవచ్చు (d) యతినియమంలేదు

(iv) ప్రాసనియమంలేని పద్యం ?

(a) మత్తేభం (b) ఆటవెలది

(c) కందం (d) చంపకమాల

(v) ఆటవెలదిలో ఉండే గణాలు ?

(a) మసజసతతగ (b) సభరనమయవ

(c) సూర్య, ఇంద్ర గణాలు (d) భరనభభరవ

(vi) 'నీవు సెప్పిన మాటలు నిర్మలములు' – ఇది ఏ పద్యపాదం ?

(a) తేటగీతి (b) కందం

(c) ఆటవెలది (d) ద్విపద

(vii) మత్తేభం ఏ జాతికి చెందింది ?

(a) జాతి (b) ఉపజాతి

(c) వృత్తం (d) ముత్యాలసరం

(viii) శార్దూలంలో యతిమైత్రి .............

(a) అన్నిపాదాలకు ఉంటుంది

(b) మొదటిపాదానికి మాత్రమే ఉంటుంది

(c) రెండో పాదానికి మాత్రమే ఉంటుంది

(d) మూడోపాదానికి మాత్రమే ఉంటుంది

(ix) తేటగీతికి లేని లక్షణం ?

(a) యతిమైత్రి (b) ప్రాసనియమం

(c) నాలుగుపాదాలు (d) గణనియమం

(x) ‘మసజసతతగ’ అనే గణాలుండే పద్యం ?

(a) శార్దూలం (b) ఉత్పలమాల

(c) చంపకమాల (d) మత్తేభం

**4.** ఈ కిందివాటిలో ఎనిమిదింటికి అలంకారాలను గుర్తించండి : *8×1=8*

(i) వర్ణించదలచుకొన్న వస్తువు ?

(a) ఉపమానం (b) సమాన ధర్మం

(c) ఉపమావాచకం (d) ఉపమేయం

(ii) ‘తల్లి భూదేవిలా సహనశీలి’ – ఇందులోని అలంకారం ఏది ?

(a) అర్థాంతరన్యాసం (b) ఉపమాలంకారం

(c) అతిశయోక్తి (d) శ్లేష

(iii) సామాన్యాన్ని విశేషంతోగానీ, విశేషాన్ని సామాన్యంతోగానీ సమర్థించడం

(a) రూపకాలంకారం (b) ఉపమాలంకారం

(c) అర్థాంతరన్యాసం (d) ఉపమ

(iv) హనుమంతుడు సముద్రమును దాటెను, మహాత్ములకు సాధ్యము కానిది లేదు–ఇందులోని అలంకారం ఏది ?

(a) అర్థాంతరన్యాసం (b) అతిశయోక్తి

(c) ఉత్ప్రేక్ష (d) స్వభావోక్తి

(v) ధరలు చుక్కలను తాకుచున్నవి–ఇది ఏ అలంకారం ?

(a) స్వభావోక్తి (b) అతిశయోక్తి

(c) ఛేకాను ప్రాస (d) లాటానుప్రాస

(vi) రాజు కువలయానందకరుడు–ఇందులోని అలంకారం ఏది ?

(a) ఉపమ (b) ఉత్ప్రేక్ష

(c) శ్లేష (d) యమకం

(vii) శ్లేషాలంకారం లక్షణం ఏమిటి ?

(a) పదాలకు అర్థంలేకపోవడం

(b) ఒక పదానికి ఒక అర్థం ఉండడం

(c) అన్వయం లేకపోవడం

(d) ఒక పదానికి రెండు అర్థాలుండడం

(viii) ఉన్నదానికంటే ఎక్కువచేసి చేప్పేది ఏ అలంకారం ?

(a) రూపకం (b) స్వభావోక్తి

(c) అతిశయోక్తి (d) ఛేకానుప్రాసం

(ix) 'అతను తాటిచెట్టంత పొడవు ఉన్నాడు' – ఇందులోని అలంకారం ఏది ?

(a) అతిశయోక్తి (b) లాటానుప్రాసం

(c) ఉపమ (d) అర్థాంతరన్యాసం

**5.** ఈ కింది పద్యాలలో ఒకదానికి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×1=5*

(A) ఎదిరికి హితమును, బ్రియమును,

మది కింపును గాగ బలుకు మాటలు పెక్కై

యొదవినను లెస్స; యటు గా

కిది యది యన కూరకునికి యెంతయు నొప్పున్

**ప్రశ్నలు :**

(i) ఈ పద్యం ఏ పాఠ్యభాగంలోనిది ?

(a) రవ్వలపతాక (b) బెజ్జమహాదేవి

(c) తొలకరి (d) విదురనీతి

(ii) ఈ పద్యాన్ని రాసిన కవి ఎవరు ?

(a) తిక్కన (b) ఎర్రన

(c) పెద్దన (d) సోమన

(iii) ఈ మాటలను అన్నదెవరు ?

(a) ధృతరాష్ట్రుడు (b) విదురుడు

(c) ధర్మరాజు (d) అర్జునుడు

(iv) 'హితము' అంటే ఏమిటి ?

(a) దుర్మార్గము (b) విరోధి

(c) మేలు (d) కీడు

(v) 'ఇంపు' అనే మాటకు అర్థం ?

(a) కఠోరము (b) ఇష్టము

(c) చెడు (d) కంపు

లేదా

(B) భరతదేశవృక్షంలో ప్రతి కొమ్మా ఒక అందం
భరత రాజ్యశాఖ లోని ప్రతి రెమ్మా ఒక అందం
రెమ్మ రెమ్మ చివరనున్న ప్రతిపువ్వున మకరందం
భరతజాతిపుష్పంలో ప్రతి రేకూ ఒక అందం

**ప్రశ్నలు :**

(i) ఈ పద్యాన్ని రాసిన కవి ఎవరు ?

(a) పాల్కురికి సోమన

(b) తిరుమల శ్రీనివాసాచార్య

(c) ఇరివెంటి కృష్ణమూర్తి

(d) రావి భారతి

(ii) 'మకరందం' అంటే ఏమిటి ?

(a) తేనె (b) పువ్వు

(c) రేకు (d) తుమ్మెద

(iii) ఈ పద్యం ఏ పాఠంలోనిది ?

(a) అన్నదాత (b) ఆరుద్రపురుగు

(c) రవ్వల పతాక (d) బెజ్జమహాదేవి

(iv) ఈ కవి రాసిన మరో గ్రంథం పేరు ?

(a) పక్షుల కథనం (b) మనమాట తీపి

(c) పిల్లల ఆకాశం (d) గంగాతరంగాలు

(v) ఈ పద్యంలో కవి దేన్ని గురించి రాశాడు ?

(a) భారతదేశం (b) కొమ్మలు

(c) పువ్వులు (d) జాతులు

**6.** ఈ కింది గద్యాన్ని చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×1=5*

సంస్కృతిలో ఒక అంగం భాష, తన మనస్సులో ఉబుకుతున్న భావాలకు ముందు రూపకల్పన చేసుకున్నాడు. తరువాత సైగలను సృష్టించుకున్నాడు. తరువాత తన అరుపులకు అర్థం సృష్టించుకున్నాడు. తనకు సహజంగా లభించిన జ్ఞాపకశక్తిని, అనుకరణ శక్తిని ఊతగా తీసుకున్నాడు. భాషను సృజించినాడు. భాష ద్వారా తన అనుభవాలను భద్రపరిచి ఇతరులకూ, తరతరాలకూ, అందించే సామర్థ్యం సంపాదించుకున్నాడు. భాష ద్వారా మానవుని ఉనికిని, అలవాట్లనూ, మనస్సునూ, అర్థం చేసుకోవచ్చు. భాష మానవ సంస్కృతికి వచోరూపం. భాష ద్వారానే మానవుడధిరోహించిన మహోన్నత నాగరికతా శిఖరాలను సందర్శించవచ్చు. భాష మనిషి చరిత్రను చెప్పుతుంది. భాష మనిషి

వ్యక్తిత్వాన్ని వ్యంజిస్తుంది. భాష దేశానికి హృదయం. బహుభాషలున్న దేశంలోని మనిషి హృదయం విశాలంగా ఉంటుంది. బహుభాషలున్న దేశంలో – అంటే మన భారతదేశంలో ఆత్మ ఒకటే. ఒకే ఒక్క పద్యం, రేకులెన్నో...... ఒకే పూల దండకు ఎన్ని రకాల పూలో, లిపులే వేరు ! బహిరవేషమే వేరు. ఆంతర్యం అంతా ఒక్కటే. ఏ ప్రాంతీయ భాషాకవి యావద్భారత కవి కాలేడు. వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు అంతటివాళ్ళు సర్వభారతీయులకు కవులు. సంస్కృతం రాని వాళ్ళకు కూడా కవులే. ఎందుకంటే రామాయణం అందరికీ ఆదికావ్యం. భారతం అందరికీ పంచమవేదం. కాళిదాసు అందరి హృదయాల్లో ఉన్నాడు. ఆకాశంలో మేఘంలా, భారతీయ భాషల శబ్దజాలం ఇంచుమించు అంతా సంస్కృతం నుంచి పుట్టుకొచ్చిందే. భారతీయ భాషలకన్నింటికీ వస్తు సంపదను పంచి యిచ్చింది సంస్కృతమే. భారతీయుల సంస్కృతి అంతా సంస్కృత భాషా సాహిత్యాల్లో నిక్షిప్తమై ఉన్నది.

**ప్రశ్నలు :**

(i) భాష మానవ _________ వచోరూపం.

(a) నాగరికతకు (b) సాహిత్యానికి

(c) సంపదకు (d) సంస్కృతికి

(ii) పంచమవేదం ఏది ?

(a) రామాయణం (b) భారతం

(c) కాళిదాసురచనలు (d) సంస్కృతం

(iii) ఆదికావ్యం ఏది ?

(a) రామాయణం (b) వ్యాసుడిరచనలు

(c) సంస్కృత రచనలు (d) మనుచరిత్ర

(iv) అందరి హృదయాల్లో ఉన్న కవి ఎవరు ?

(a) నన్నయ (b) వాల్మీకి

(c) కాళిదాసు (d) వ్యాసుడు

(v) భాష దేశానికి .........

(a) ఉనికి (b) మనసు

(c) సంపద (d) హృదయం

**7.** కింది వాటిలో 4 ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *4×1=4*

(i) పెద్దన రచన ఏది ?

(a) మనుచరిత్ర (b) వసుచరిత్ర

(c) రాజశేఖర చరిత్ర (d) పాండురంగ మాహాత్మ్యము

(ii) కాళహస్తీశ్వర మాహాత్మ్యము రాసినవారు ఎవరు ?

(a) తెనాలి రామకృష్ణుడు (b) తిమ్మన

(c) దాశరథి (d) ధూర్జటి

(iii) కిందివాటిలో శ్రీశ్రీ రాసింది ఏది ?

(a) కాళహస్తీశ్వర శతకం (b) తెలంగాణ

(c) మహాప్రస్థానం (d) నగరంలో వాన

(iv) తిమిరంతో సమరం రాసింది ఎవరు ?

(a) శ్రీరంగం శ్రీనివాసరావు

(b) దాశరథి

(c) శ్రీరంగం నారాయణబాబు

(d) ఆరుద్ర

(v) కిందివారిలో ప్రాచీన కవి ఎవరు ?

(a) శ్రీశ్రీ (b) దాశరథి

(c) పెద్దన (d) సి. నారాయణరెడ్డి

(vi) ధూర్జటి ఎవరి ఆస్థాన కవి ?

(a) శ్రీకృష్ణదేవరాయలు

(b) తిరుమలనాయకుడు

(c) రాజరాజనరేంద్రుడు

(d) పెదకోమటి వేమారెడ్డి

## భాగం బి (PART B)

**8.** కింది వాటిలో రెండింటికి 30 పదాలలో సమాధానాలు రాయండి : *2×3=6*

(i) పొసగని మాటలవల్ల కలిగే అనర్థాలేవి ?

(ii) రావిభారతి గురించి రాయండి.

(iii) మాతాజీ మహారాణి చేసిన సేవలేవి ?

**9.** కింది వాటిలో ఒక ప్రశ్నకు 100 పదాలలో సమాధానం రాయండి : *1×5=5*

(i) భాషవల్ల కలిగే ఉపయోగాలేవి ?

(ii) సినారె కవిత్వం గురించి రాయండి ?

**10.** కింది వాటిలో ఒకదానికి అన్వయపూర్వకంగా ప్రతి పదార్థం రాయండి : *1×5=5*

(i) డక్కెను రాజ్యమంచు నకటా ! యిటు దమ్ముని భాగ మీక నీ
వెక్కటి మ్రింగఁజూచె : దది యెట్లుఱుగున్ ? విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవెయి;
ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే ?

(ii) ముక్కొత్తుజెక్కొత్తుముక్కన్నుబులుము
నక్కొత్తుగడుపొత్తునటవీపునివురు
బెరుగంగవలె నని తరుణి వీడ్వడగ
జరణము ల్కరములు జాగంగ దిగుచు
నలుగులు నలుచు నర్మిలి గట్టిపెట్టి
జలములు వీపున జలిచు నంతంత
వెగచి బెగడకుండ వెన్నుద్రేయుచును

**11.** కింది వాటిలో ఒక ప్రశ్నకు 100 పదాలలో వ్యాసరూప సమాధానం రాయండి : *1×5=5*

(i) పెద్దన కవితాశైలిని గురించి రాయండి ?

(ii) శ్రీశ్రీ అభ్యుదయ భావాలను తెలపండి ?

## భాగం సి (PART C)

**12.** కింది వాటిలో ఒక ప్రశ్నకు 120 పదాలలో వ్యాసరూప సమాధానం రాయండి : *1×6=6*

(i) తొలకరి నాటకంలోని చంద్రం పాత్రను గురించి రాయండి ?

(ii) స్వాతంత్ర్యవాహిని నాటిక సారాన్ని రాయండి ?

## భాగం డి (PART D)

**13.** కింది వాటిలో ఒక ప్రశ్నకు 150 పదాలలో వ్యాసరూప సమాధానం రాయండి : *1×7=7*

(i) మాతృభాషా పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు

(ii) ఆరోగ్యమే మహాభాగ్యము

(iii) పర్యావరణ పరిశుభ్రత

**14.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి : *1×6=6*

Tirupathi Sastry and Venkata Sastry were poets of high calibre in Sanskrit as well as Telugu. They were naturally ambitious and desired honours from the rulers of the native states. The times were such that scholastic attainments and poetic talent could not earn a living. A literary career had necessarily to depend upon some kind of a patronage from the native rulers and the rich. Even so, it is only fair to say that our poets' objective was to gain recognition from the native rulers. Some of them were men of excellent parts and generosity, others carried on the traditional patronage of royal houses.